ఏడి పింఛెన్



విడవలూరులో ఆటోలో వచ్చి సచివాలయం వద్ద వేచి ఉన్న వృద్ధులు

విడవలూరు : పెన్షన్ డబ్బులు చేతికి రాకపోవడంతో వృద్ధులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. గతంలో ప్రతినెలా ఒకటో తేదీన ఠంచన్‌గా పింఛన్ నగదు చేతికందేవి. ఇప్పుడు చంద్రబాబు చేసిన పనికి వలంటీర్లు లేకపోవడంతో పింఛన్ డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో పడ్డాయా.. లేదా సచివాలయ సిబ్బంది ఇస్తారా.. అనే సందేహంతో వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. అకౌంట్లలో డబ్బులు పడినా కొన్ని రన్నింగ్‌లో లేక.. ఆధార్ లింక్ కాకపోవడంతో పింఛన్ డబ్బును తీసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

పెన్షన్ డబ్బుతో మాత్రలు తెచ్చుకోవాలి



ప్రతి నెలా ఒకటో తేదీన వచ్చే పెన్షన్ డబ్బులే నాకు ఆధారం. ఇప్పుడు ఆ డబ్బుతోనే మాత్రలు తీసుకోవాలి. ప్రస్తుతం మూడో తేదీ గడుస్తున్నా పెన్షన్ డబ్బులు రాలేదు. బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు పడ్డాయో.. లేదో.. కూడా తెలియడం లేదు. వలంటీర్లు ఉన్నప్పుడు ఇలాంటి కష్టాలు లేకుండా సంతోషంగా జీవించాం.

– గోళ్ల వరప్రసాద్, విడవలూరు

సీఎం రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మనుబోలు : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈసారి తనకు రెట్టింపు మెజారిటీ వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పిడూరుపాళెం, బద్దెవోలు, అక్కంపేట, మడమనూరు గ్రామాల్లో మంత్రి కాకాణి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎర్రటి ఎండని సైతం లెక్క చేయక పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. వైఎస్సార్‌సీపీ జెండాతో అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగ కాకాణి మాట్లాడుతూ ప్రజలు ఎండను సైతం లెక్కచేయకుండా వస్తున్నారంటే సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్లపాటు అందించిన జనరంజక పాలనే కారణమన్నారు. మేనిఫెస్టోతో సంబంధం లేకుండా ఇన్నాళ్లు సీఎం జగన్ తమకు అందించిన సంక్షేమానికి ప్రజలు రుణం తీర్చుకునేందుకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. సోమిరెడ్డికి చెప్పుకునేందుకు ఏమీ లేకపోవడంతో తనపై దిగజారి విమర్శలు చేస్తూ రాజకీయం చేస్తున్నాడని మండిపడ్డారు. తాను జనంలోకి వెళ్లి ప్రజల హృదయాలను గెలుచుకుంటుంటే.. సోమిరెడ్డి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటూ చంకలు గుద్దుకుంటున్నాడన్నారు. ఐదేళ్లుగా తాము ప్రజలకు అండగా ఉన్నామని, అందుకే వారు ఇప్పుడు తమ వెంట ఉన్నారని తెలిపారు. ఐదేళ్లుగా ఇంటి పెద్ద బిడ్డలా సేవలందించానని, మరోసారి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు యూఎస్‌కే రెడ్డి, నారపరెడ్డి జాంబవతమ్మ, ఏడెం మల్లికార్జునరెడ్డి, మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రఫీ, చిట్టమూరు నరసారెడ్డి, శ్రీహరిరెడ్డి, వల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, తిన్నెలపూడి రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గుండాల ఆదినారాయణ, కసిరెడ్డి ధనుంజయరెడ్డి, చేడిమాల బుజ్జిరెడ్డి, రవి, జానకిరామిరెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, జయశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కాకాణికి హారతిస్తున్న మహిళ

మనుబోలులో టీడీపీ ఖాళీ



వైఎస్సార్‌సీపీలో చేరిన కాగితాలపూరు వాసులు

- వైఎస్సార్‌సీపీలో 120 కుటుంబాల చేరిక

మనుబోలు : మండలంలోని కాగితాలపూరు గ్రామంలో టీడీపీ దాదాపుగా ఖాళీ అయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాగితాలపూరు నుంచి సుమారు 120 ఎస్టీ, ఎస్సీ, యాదవ కుటుంబాల వారు టీడీపీని వీడి నెల్లూరులోని మంత్రి కాకాణి నివాసంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కాకాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సోమిరెడ్డి ముఖం చాటేస్తే కాకాణి అండగా నిలిచి సాయం అందించారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్న కాకాణిని ఈసారి 50 వేల మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు, పార్టీ నేతలు గుమ్మా రవీంద్ర, చెరుకయ్య, చేవూరి వెంకటేశ్వర్లు, అనింగి మస్తానయ్య, పోలిశెట్టి యుగంధర్, గుర్రంశెట్టి శేషగిరిరావు, జోగి మల్లికొండయ్య, మారు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

మనుబోలు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యమని నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన మడమనూరు, వీరంపల్లిలో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అక్కడి పరిస్థితులపై స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు స్థానికులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మనుబోలు ఎస్సై అజయ్‌కుమార్ ఉన్నారు.

అమ్ముడుబోయే నాయకులను నమ్మొద్దు

- టీడీపీ పుదుచ్చేరి మద్యం డంప్ చేసింది
- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు : ఎన్నికలు వస్తే చాలు కొందరు నాయకులు మిమ్మల్ని హోల్ సేల్‌గా వేలం వేసి విక్రయిస్తున్నారని, అటువంటి నేతలను నమ్మవద్దని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అప్రమత్తం చేశారు. మండలంలోని పద్మనాభసత్రం, తలమంచి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తలమంచిలో ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ గ్రామంలో ఎంతో పేరు ప్రతిష్ఠలున్న జొన్నా వెంకయ్య నా కుటుంబ సభ్యుడితో సమానమన్నారు. ఆయన మరణించాక ఆయన కుమారుడు కళ్యాణ్ వైఎస్సార్‌సీపీలోకి రావడం తనకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు. తలమంచి వైఎస్సార్‌సీపీకి కంచుకోట అన్నారు. ఇంత మంచి గ్రామంలో కొందరు అమ్ముడుబోయే నాయకులు చేరి గ్రామానికి చెడ్డ పేరు తెస్తున్నారని చెప్పారు. టీడీపీ అభ్యర్థులు ధనవంతులని, పుదుచ్చేరి నుంచి మద్యం బాటిళ్లు తెచ్చి ఎన్నికల్లో పంచడం ద్వారా ఓటర్లను ప్రలోభ పెడతారని సమాచారం ఉందన్నారు. పుదుచ్చేరి మద్యం ప్రాణాంతకమైందని చెప్పారు. మద్యం అలవాటున్న వారి భార్యలు భర్తల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అందువల్లే పేదలకు నేరుగా వివిధ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. తలమంచి గ్రామానికే రూ.15 కోట్లకు పైచిలుకు మంజూరు చేశామని వివరించారు. పేదలు లేని రాష్ట్రంగా మార్చాలని తపన పడుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న తనను గెలిపిస్తే జిల్లా నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ, సచివాలయ మండల కన్వీనర్‌లు గంధం వెంకటశేషయ్య, కొండా శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జి.జ్యోతి, నాయకులు ఓడూరు వెంకటేశ్వర్లురెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, కుంకాల శివారెడ్డి, కె.సుబ్బారెడ్డి, ఆత్మకూరు వెంకట సతీష్, వి.వెంకటేశ్వర్లు, ఆర్.వేణు, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రసన్నకు గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్న

కోవూరు : మండలంలోని పడుగుపాడు నేతాజీనగర్ ప్రాంతానికి చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి షేక్. మున్నా శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరులోని ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్నాతో పాటు 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అహ్మద్, గోపీరెడ్డి, భాస్కర్‌రెడ్డి, షేక్.రఫీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విధుల్లో జాగ్రత్తగా ఉండాలి

- జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



మాట్లాడుతున్న సేతు మాధవన్

కోవూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు తమ విధుల్లో జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్, కోవూరు రిటర్నింగ్ అధికారి సేతు మాధవన్ పేర్కొన్నారు. కోవూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. జేసీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం నేడు

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం సాయంత్రం మండలంలోని ఇనుకుర్తి, ముదిగేడు, డేగపూడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి శుక్రవారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



పొదలకూరు : క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఎస్సై రామకృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొదలకూరు కమిటీ అధ్యక్షుడు పెంచలనర్సయ్య, సభ్యులు కొండయ్య, కృష్ణయ్య, సరోజనమ్మ, షకీలా, శేషాద్రి, పద్మమ్మ, నరసారెడ్డి, భాగ్యమ్మ, సుధాకర్ ఆచారి, పెంచలయ్య, కిరణ్, హరి, కిశోర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సంగం : మండలంలోని దువ్వూరు వద్ద నడిచి వెళ్తున్న ఓ వ్యక్తిని బైక్ ఢీకొని ఇరువురు తీవ్రంగా గాయపడిన ఘటన నెల్లూరు– ముంబై జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగింది. నెల్లూరుకు చెందిన ఓ వ్యక్తి ఎఫ్‌జెడ్ బైక్‌లో సంగం వైపు నుంచి నెల్లూరుకు వెళ్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న వ్యక్తిని ఢీకొట్టాడు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగార్జునరెడ్డి క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో నెల్లూరు వైద్యశాలకు తరలించారు.

సీఎం జగనన్నతోనే ప్రజా సంక్షేమం



మనుబోలు: యాచవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు



తోటపల్లిగూడూరు : జానావారిపాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న పూజిత



ఇందుకూరుపేట : ఎన్నికల ప్రచారం చేస్తున్న గీతారెడ్డి, పూజారెడ్డి

- వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం

మనుబోలు: ప్రజా సంక్షేమ పాలన సీఎం జగనన్నతోనే సాధ్యమని, ప్రజలు ఆయనకు మద్దతు తెలపాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మనుబోలు పంచాయతీ పరిధిలోని యాచవరం, కోదండరామపురంలో మంత్రి కాకాణిని మరోసారి సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చిన ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ ఇంటి పెద్ద బిడ్డలా సేవలు అందించినట్లు వివరించారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు అండగా ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చే హామీలకు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, పార్థు, చలగల దయాకర్, చల్లా నవకోటి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, శ్రీను, గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నను ఆశీర్వదించండి

ఇందుకూరుపేట : కోవూరు నియోజకవర్గంలో నల్లపరెడ్డి కుటుంబాన్ని ప్రజలు తొమ్మిదిసార్లు ఆదరించారని, రాబోయే ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సతీమణి గీతారెడ్డి, కోడలు పూజారెడ్డి కోరారు. మండలంలోని రావూరు గ్రామంలో స్థానిక నాయకుడు ఉడతా వెంకటశేషయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మూడుసార్లు, ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారని, ఈ మేరకు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడిపారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా వినూత్న పథకాలతో రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించారన్నారు. రాష్ట్రం మరింత ముందుకు సాగాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు ముంగర శ్రీకాంత్, పద్మనాభరాజు, కొండయ్య, సురేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పంటపాళెంలో..

ముత్తుకూరు : మండలంలోని పంటపాళెం గ్రామం కోళ్లమిట్టలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఓటు వేసి మూడో పర్యాయం గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచ్ అలపాక శ్రీనివాసులు, ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం

తోటపల్లిగూడూరు : రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలంటే వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత అన్నారు. నరుకూరు పంచాయతీలో ఆమె శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక నేతలు, ప్రజలు పూజితకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గాన్ని తన తండ్రి అన్నివిధాలా అభివృద్ధి చేశారన్నారు. కరోనా కష్టకాలంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచినట్లు తెలియజేశారు. మరోసారి కాకాణిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, స్థానిక నాయకులు ఆకుల మధు, వెడిచర్ల శ్రీనివాసలుగౌడ్, వేగూరు శ్రీనివాసులు, మునలి పరంధామయ్య, కిశోర్, పవన్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

వెంకటాచలం : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండలంలోని తిక్కవరప్పాడు పంచాయతీ గొట్లపాళెం, మంగళంపాడు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. నిరంతరం ప్రజల మధ్యే తిరుగుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి కాకాణిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నలగర్ల భారతి, సర్పంచ్ చిరంజీవి, వైఎస్సార్‌సీపీ నాయకులు నలగర్ల నరసింహారావు, మంచు వెంకటేశ్వర్లు నాయుడు, నలగర్ల రంగయ్య, నలగర్ల వెంకటరమణయ్య, నోసిన రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

మొగళ్లూరు గ్రామంలో..

పొదలకూరు : మండలంలోని మొగళ్లూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ యాతం పెంచలరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో లేని విధంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేసిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మూడో పర్యాయం గెలిపించుకుందామన్నారు.

గ్రామాల్లో..

మండలంలోని గురవాయపాళెం, నల్లపాళెం, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో యనమల శ్రీనివాసులురెడ్డి, ఆకుల గంగిరెడ్డి, అంకిరెడ్డి, మోహన్‌రావు, ఎస్.రమేష్‌నాయుడు, శోభన్‌బాబు, మాల్యాద్రి, నల్లపాళెంలో నంది శ్రీనివాసులురెడ్డి, పి.శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డిపల్లిలో ద్వారకానాథ్‌రెడ్డి, వెల్మిరెడ్డి సుబ్బారెడ్డి, నోటి బాలకొండారెడ్డి, నీలం మాల్యాద్రి, వెల్మిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

విడవలూరు : వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సోదరుడు నల్లపరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక కామాక్షినగర్, చెముకులవారి వీధి, పీర్లచావడి సెంటర్లలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు పార్టీలోకి వచ్చి ఐదేళ్లు లబ్ధి పొంది, ఇప్పుడు ఎన్నికల వేళ డబ్బుకు అమ్ముడుపోయి పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు బుజ్జిరెడ్డి, మురళీరెడ్డి, రవీంద్రరెడ్డి, మల్లి తదితరులు పాల్గొన్నారు.



మనుబోలు: ఈవీఎం నమూనాలను అవ్వాతాతలకు చూపిస్తున్న నాయకులు



ముత్తుకూరు : కోళ్లమిట్టలో..



వెంకటాచలం : మంగళంపాడులో..



విడవలూరు: ఎన్నికల ప్రచారంలో రాజేంద్రనాథ్‌రెడ్డి



పొదలకూరు : గురవాయపాళెంలో..



పొదలకూరు : మొగళ్లూరులో..



పొదలకూరు : నల్లపాళెంలో..